# చందాదారులకు ముఖ్యవిజ్ఞప్తి!

ఇంటింటిపత్రిక

**'రచన'** ప్రారంభించిన నాటి నుంచీ....

- ఒక్కసారి మాత్రం ధరను పెంచడం జరిగింది.
- పోస్టల్ ధరలు రెండుసార్లు పెరిగాయి
- అగ్గిపెట్టె ధర రెట్టింపయి రూపాయికి చేరింది. అలాగే అన్నీనూ!
- చందాదారులకు పత్రికపంపే బ్రవున్ కవర్ ధర 60 పైసల నుండి 190 పైసలకు చేరింది.
- న్యూస్ ప్రింట్ ధర రెట్టింపు అయింది.
- రవాణా ఖర్చులు మూడింతలయ్యేయి.
- చందాదారులకు పంపే ప్రతి ఒక్క ప్రతికీ, పోస్టేజి కాకుండా, 15 పైసలు సర్వీసు ఛార్జీ కట్టాలి పోస్టల్ వారికి.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా పత్రికా నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోయి విశ్వరూప స్థాయిని చేరుకొంది. కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్లుగా ఉంది పత్రికా నిర్వహణ పరిస్థితి. దీనికి తోడు –

*The Indian Postal Dept revised Foreign Postal Rates from 1st Sept 2008. The increase is very... very....very... high.... three folds. As per new rates the Surface Mail charges itself are more than the present Air Mail charges for Rachana mailing abroad. Earlier when the rates were revised during 1999 we have absorbed the increase. In addition, the existing Service "Registered Newspaper" has been discontinued. Hence we are, now, compelled to revise the Abroad Subscription rates, keeping view the revised Foreign Postal Rates, which will be effective from January 2009 issue. Trust all our Abroad subscribers will take the matter in its correct perspective and cooperate, in future also.*

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్రిక మనుగడ కోసం పత్రిక ధరను ఇరవై అయిదు శాతం మాత్రమే పెంచుతున్నాము.

తదనుగుణంగా సబ్‌స్క్రిప్షన్ రేట్లను స్వల్పంగా సవరిస్తున్నాము. విదేశీ సబ్‌స్క్రిప్షన్ రేట్లను కొత్త పోస్టల్ రేట్లను దృష్టిలో ఉంచుకొని సవరిస్తున్నాము.

**విడి ప్రతి వెల : రు. 25/-  US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

**12 సంచికలకు :: రు. 270 మాత్రమే!**
**(రు. 30 ఆదా!)**

**24 సంచికలకు :: రు. 510 మాత్రమే!**
**(రు. 90 ఆదా!)**

**36 సంచికలకు :: రు. 765 మాత్రమే!**
**(రు. 135 ఆదా!)**

**48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**

**60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!**
**(రు. 225 ఆదా!)**

**100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!**
**(రు. 400 ఆదా!)**

**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 66 (US $ 18** ఆదా!)

**60 సంచికలకు - US $ 330 (US $ 90** ఆదా!)

**జీవిత చందా - US $ 400**

**ఎయిర్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 105 (US $ 18** ఆదా!)

**60 సంచికలకు - US $ 368 (US $ 90** ఆదా!)

**జీవిత చందా - US $ 450**

**గమనిక :**

- ప్రస్తుత స్వదేశీ చందాదారుల కాలపరిమితిలో మార్పు ఉండదు. చందా పొడిగించుకునేటప్పుడు కొత్త రేట్లు వర్తిస్తాయి.
- ప్రస్తుత విదేశీ చందాదారుల కాలపరిమితి పెరిగిన ఫారిన్ పోస్టల్ రేట్ల ప్రకారం సవరించబడ్తాయి.
- సవరించిన రేట్లు జనవరి 2009 నుండి అమల్లోకి వచ్చాయి.
- ఇక మీదట కొత్త చందాదారులు / పొడిగింపు చందాదారులు జనవరి 2009 సంచిక నుండి ప్రచురింపబడే చందా కూపన్లను మాత్రమే పూర్తిచేసి పంపాలి. పాత సంచికల లోనివి వాడరాదు.

రచనాభిమానులందరూ ఈ స్వల్పభారాన్ని భరించి ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

**- సంపాదకుడు**

# తెలుగు కథ
# శతవార్షికోత్సవాల సందర్భంగా
# అంతర్జాతీయ కథల పోటీ

**బహుమతులు : US $ 250 చొప్పున ఐదు**
**మూడు స్వదేశాంధ్ర కథకులకు**
**రెండు విదేశాంధ్ర కథకులకు**

**రచయిత / రచయిత్రులకు సూచనలు**

- కథాంశం తెలుగువారి సంస్కృతికి, జీవన విధానాలకి దర్పణం పట్టేదిగా ఉండాలి.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- కథలు వ్రాతప్రతిలో 10–12 పేజీలు ఉంటే ఉభయతారకం.
- ఇ–మెయిల్ ద్వారా పంపబడే సాఫ్ట్ కాపీ కథలు పంపాల్సిన చిరునామాలు : rvanguri@wt.net & gmrsivani@gmail.com
- ప్రచురణకు స్వీకరింపబడని కథలను త్రిప్పి పంపడం సాధ్యం కాదు. అంచేత విధిగా జెరాక్స్ కాపీలు ఉంచుకోవాలి.
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ–మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టి పేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.

**ముగింపు తేది : జనవరి 15, 2009**

**బహుమతి ప్రదానం :: ఫిబ్రవరి 14-16, 2009 :: హైదరాబాద్‌లో**

**రచనలు పంపవలసిన చిరునామా :** *(To be written in English only)*

**VANGURI FOUNDATION OF AMERICA**
C/o GOLLAPUDI MARUTHI RAO
8/6 SARADAMBAL STREET, T. NAGAR, CHENNAI - 600 017 *(Tamil Nadu)*

సంపుటి : 8
సంచిక : 10
జనవరి : 2009

రచన ఇంటింటిపత్రిక

194

పేజీలు : 100
వెల : రూ. 25/-

ముఖచిత్రం : సంక్రాంతి బసవన్నలు    చిత్రకారుడు : బాలి

చిరునామా : 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044. ఫోన్ : (ఆ) : 27071500 (ఇ) :27077599
email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com    www.rachana.net

సంపాదకీయం..... 5

## కథలు

సంకల్పమే బీట వారింది - గిడుగు రాజేశ్వరరావు 19
అనువైన సఖుడులే... - సుగుణ 29
వీరాభిమాని - పసుపులేటి తాతారావు 34
గణార్చన - కేసరి 39
కువైట్ డైరీ - కేశవ్ 44
కథాపీఠం కథ ::
రాముడు ఒక ఇంజనీరు - బి. విజయ 53
అనగనగా ఒక మంచి కథ : 4వ మజిలీ - శ్రీసుభా 60
కథాపీఠం కథలు :
చేపలనగా ఈదెడు కూరగాయలు - ఇంద్రకంటి శ్రీకాంతశర్మ 74
పుట్ట - సలీం 81
వెన్నెలొచ్చింది - శిరంశెట్టి కాంతారావు 74
రచయిత చిట్టచివరి కథ :
ఎన్ని అను - మగవాళ్ళు మగవాళ్ళే! - శ్రీసుభా 92

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ :: నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 18
సాహితీ వైద్యం - వసుంధర 66

## సీరియల్ రచనలు

మహాద్భుత మందుల మాంత్రికుడు - కవన శర్మ 13
రాణీగారి కథలు - సలీం 25
రాధాకళ్యాణం - అల్లాడ స్నేహలత 48
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో కథకులు.....

**లక్ష్మీభారతిరెడ్డి; పింగళి (భట్టిప్రోలు) బాలాదేవి;**
**తటవర్తి రామచంద్రరావు;**
**'భాలే'; శైలజామిత్ర**
**తదితరులు.....**

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041
***సంపాదకుడు***
**వై. వి. యన్. ఆర్. యన్. తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

## ఆహ్లాదకర కథల పోటీ ఫలితాలు!

**ఒ**కడుగు ముందుకు వేద్దామనుకుని రెండడుగులు వెనక్కు వేసి, మళ్ళీ సంబాళించుకుని, మూడడుగులు ముందుకు వేసి 'ఆహ్లాదకర కథల పోటీ' ప్రకటించడం జరిగింది. అయితే, మా అంచనాలకు మించిన సంఖ్యలో కథలు అందడం ఆశ్చర్యకమైన విషయమే అయింది. కానీ న్యాయనిర్ణేత విశ్లేషణ చూసిన మీదట మా తటపటాయింపు సమంజసమేననిపించింది. అయినా తుది ఫలితం సంతృప్తి నివ్వడం ఆనందం కలిగించింది.

పోటీకి అందిన కథలు మీద న్యాయనిర్ణేత విశ్లేషణ :

"పోటీకి 60 కథలు వచ్చాయి. అందులో ఆహ్లాదకరమైన కథనం ఉన్నవి 40 దాకా ఉన్నాయి. ఇది నిజంగా హర్షించదగిన విషయం. అయితే ఈ కథల్లో 'కథ' ఉన్నవి 20 దాకా మాత్రమే ఉన్నాయి. ఇది విచారించ దగ్గ విషయం. ఆ ఇరవై కథల్లో 'సరస'మైనవి, మనస్సుని ఆహ్లాదపరిచినా దేహాన్ని కలవర పెట్టే గుణం ఉండడం చేతా, వ్యంగ్యమైనవి బుద్ధికి పనిచేప్పేవి అయి ఉండటం చేతా, బహుమానానికి అర్హమైనవి కాకపోయాయి. ఆహ్లాదకరమైన కథనంలేక మనస్సుని తొలిచే విషయంలో చక్కగా వ్రాసిన మంచి కథలు రెండు మొదటి వడపోతలో పక్కన పెట్టిన వాటిలో ఉన్నాయి.

"బహుమానానికి అర్హమైన వాటిని *'గుణం'* ఆధారంగా ఒక క్రమంలో వాటి స్థానాలు నిర్ణయించడమైనది."

**బహుమతులు పొందిన కథలు :**

**ప్రథమ బహుమతి : రూ.3000/-**

❖ **ఓ పత్తేదారిణి కథ : 'సీతాసత్య'** (మినుములూరు)

**ద్వితీయ బహుమతి : రూ. 2000/- చొప్పున**

❖ **ఈల వేయ నగునా! :** డి. విద్యేశ్వరి (హైదరాబాద్)

❖ **చిరునవ్వుల వెల ఎంత? : మద్దాళి నిర్మల** (విజయవాడ)

బహుమతి పొందిన కథలు వచ్చే సంచికలో ప్రకటింపబడగలవు. సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు వివరాలు కూడా వచ్చే సంచికలోనే !

ఈ పోటీ నిర్వహించమని సూచించి, బహుమతులు అందజేసిన యండమూరి వీరేంద్రనాథ్‌గారికి కృతజ్ఞతలు!

పోటీలో పాల్గొని విజయవంతం చేసిన కథకులందరికీ అభినందనలు!

రచనాభిమానులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలతో.....

**194**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

‘రచన’లో గత కొద్దికాలంగా ప్రచురితమవుతున్న సలీంగారి సెక్వెల్ కథలు (రాణిగారి కథలు) అంతర్లీనంగా సందేశాన్నిస్తూ, మంచి కథాగమనంతో ఆకట్టుకుంటున్నాయి. ఇలాంటి కథలు వ్రాస్తున్న సలీంగారు, ప్రచురిస్తున్న మీరు అభినందనీయులు. కాని ఈ మధ్య ప్రచురించిన సీక్వెల్ కథలలో ఒకే ఒక కథ ఉండటం గమనించతగ్గ విషయం, ఎప్పటిలాగే రెండు కథలు ప్రచురిస్తారని ఆశిస్తూ....

పత్రికా ప్రపంచంలో ‘రచన’ ప్రవర్ధమానంగా వర్ధిలాని....

– మార్కొండ సోమశేఖరరావు
(ఇబ్రహీంపట్నం)

మేము, 4 ఏళ్ల క్రితం ఉదయ్‌పూర్లో ఉండేవాళ్లము. అక్కడ తెలుగు పత్రికలు అమ్మరు. కనుక ‘రచన’ చందా కట్టి తెప్పించుకున్నేదాన్ని. ‘పజిలింగ్‌పజిల్’ మరియు మూ.ప్ర.ఒ.స.కు క్రమం తప్పకుండా పంపేదాన్ని. ప.ప. చాలా కష్టంగా ఉండేది. సాహిత్యంలో బాగా ప్రవేశం ఉండి సరైన నిఘంటువులు దగ్గిర ఉంచుకుని నింపిన వారికి మాత్రమే గెలుపొందే అవకాశం ఉంటుందని అనుకునేదాన్ని, మూ.ప్ర.ఒ.స.కు మాత్రం 1–2 సార్లు గెలిచాను. దీనికి నేను కూర్చి కూడా పంపించాను, ప్రచురితమైంది కూడ.

హైదరాబాద్ వచ్చిన తరువాత ‘రచన’లోని కథల, శీర్షికల స్థాయి పడిపోయిందనిపించి కొనడం, మానే




సాను. ఒకరోజు అనుకోకుండా ఒకరింట్లో ‘రచన’ చూడటం తటస్థించింది. అప్పుడు ప.ప. మోడల్ మార్చి, ఆనగ్రామ్ పద్ధతి మరియు ప్రశ్నలోనే జవాబు ఉండేటట్టు చేసారని తెలిసింది. అది చూసి చాలా హుషారు వచ్చింది. ఎందుకుంటే ఇంగ్లీషులో ఈ పద్ధతిలో క్రాస్‌వర్డ్స్ నింపడం నాకు బాగా అలవాటు.

ఇప్పుడు ఈ పద్ధతిలో ఒక గంటలో ప.ప. నిండిపోతుంది. చాలా సరదాగా కూడా ఉంది. ఎందుకంటే నా దగ్గర తెలుగు నిఘంటువు లేదు. ఇంగ్లీషు మీడియంలో మొత్తం చదువు చదివిన నాకే ఇది ఇంత సులభంగా ఉంటే సాహిత్యంలో ప్రవేశం ఉన్నవారు ఇది 5 ని॥లలో నింపిపడేస్తారమో !

మూ.ప్ర.ఒ.జ శీర్షిక, స్థాయి పడిపోయింది. మంచివి వచ్చినపుడే ప్రచురించగలరు.

ఇప్పుడు మీ పత్రికలో కథలు కూడా బాగుంటున్నాయి.

– యస్. మనోరమ
(హైదరాబాద్)

నవంబరు నెల ‘రచన’లో ప్రచురించిన “పెళ్ళంటే” కథా రచయిత్రి ఎన్. అనూరాధగారు కథ చివర దీనికి ప్రేరణ గతంలో జరిగిన యధార్థ ఘటన అని నిజాయితీగా తెలియజేసారు. కథ అంతంలో దివ్య ఆత్మహత్య చేసుకోకుండా తల్లిదండ్రుల వద్దకు వచ్చినట్లు యధార్థ ఘటననే కథగా రూపొందించారు. దీనిని కథ అనేకంటే ఘటనే అంటే బాగుండేది. కథ చివరలో “ప్రపంచం ఎటు వెళ్తోంది? ఒక అబ్బాయి, అమ్మాయి పెళ్ళి చేసుకొని ఒక చక్కని కుటుంబంగా ఎదిగేందుకు పెద్దవాళ్లు తల్లిదండ్రులు తమ అనుభవంతో వాళ్ళకి ఎలాంటి సపోర్టు ఇవ్వాలి ?” అంటూ మరియు “తమకంటే తమ బిడ్డలు మరింత సుఖమయ జీవితాన్ని అనుభవించాలని కోరుకునే పెద్దలు అందుకోసం ఏం చేస్తున్నారు ? తమ జీవితానుభవం, విజ్ఞత బిడ్డల జీవితాన్ని నవ్యమైన బాటలోకి నడిపించేందుకు తోడ్పడకపోతే ఎందుకు ? అన్నీ ప్రశ్నలే” అంటూ ముగింపు లేకుండా వదిలి వేయడం ఏమీ బాగోలేదు. కథకు, వార్తకు తేడా లేనట్లుగా అనిపిస్తుంది. రచయిత్రి అనురాధగారు ఇంతకు ముందు చాలా కథల్లో చివర దివ్యజీవితాన్ని తిరిగి ఏదైనా సంఘసేవకు గాని, బాలలు లేక వృద్ధాశ్రమం కోసం గాని పాటుపడుతున్నట్లు ముగింపు ఇచ్చిన్నట్లు ఉంటే బాగుండేదని నా అభిప్రాయం.

ఆకునూరి మురళీకృష్ణగారి “ఒక్కడుచాలు !” – మన దేశంలో

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. ‘వెన్నముద్దలు’ రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే ‘గుడి’ నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా ‘రచన’లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. డిసెంబర్, 2008 ‘రచన’లో ప్రచురింపబడిన* **– చెత్త కథ : పొత్తూరి విజయలక్ష్మి; నీడ – నిజం : ఎమ్.సుగుణారావు** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* – సంపాదకుడు

ప్రతిఒక్కరు సులభంగా సలహాలు ఇచ్చేస్తుంటారు కాని, దానిని కార్య రూపంలోకి తెచ్చే సమయానికి వెనుకంజ వేస్తుంటారు. కాని యువ డాక్టరైన ప్రకాష్ తన కళ్ల ముందర వంశీ అన్న బాబుకి డబ్బు కట్టలేదని (సెక్యూరిటీ డిపాజిట్) ఆపరేషన్ చేయకపోవడం చాలా అన్యాయంగా అనిపించి, పెద్దమనస్సుతో తనతోపాటు డాక్టర్ చదివిన స్నేహితుల అందదండలతో సాగరికి క్లినిక్‌లో ఆపరేషన్ విజయవంతంగా జరపడం అతని విశాదృక్పధానికి నిదర్శనం. అతనితోపాటు అటెండరు యాదగిరి కూడా ఆ రోజు శలవుపెట్టి ఆపరేషను సమయంలో తన వంతు సహాయ సహకారాలను అందిస్తాననడం అతనిలో ఉదారత్వానికి నిదర్శనం. ఇటువంటి వాళ్లు ఈ రోజులలో వుండటం చాలా అరుదు. కాని అసంభవం మాత్రం కాదు. ప్రకాష్ లాంటి ఉన్న ఆదర్శాలు ఉన్న వారు వెనుకంజ వెయ్యకుండా తమవంతు ప్రయత్నం ప్రారంభిస్తే, మరి కొంతమంది ముందుకు వచ్చి నిరుపేదలైన వంశీలాంటి ఎంతో మందిని ప్రాణాపాయ స్థితి నుండి రక్షించగలరు.

ఇంతటి మంచి కథ వ్రాసిన ఆకునూరి మురళీ కృష్ణగారికి, ప్రచురించిన మీకు ధన్యవాదములు.

– కె.వి.ప్రసాద్
(రిషీకేష్)




ఆ రోజులలో శ్రీశ్రీ
ఆరుద్రాదులు పజిల్లనాహ్లాదముగా
పేరిమితో కూర్చి చమ
త్కారమ్మును నింపినారు కైమోడ్పులివే!

హిందూ డెయిలీ పత్రిక
నందుండును ఆంగ్ల పజిలు అది నాకు ప్రియం,
అందుకె ఆ రీతిన రూ
పొందించితిని పజిల్లు పూరించుడికన్!

నూతన మార్గములో పలు
యాతనలను వాదమునకు వంచక శిరమున్,
ప్రీతిగ మెచ్చిన పాఠక
వ్రాతముకాహార్తకు అభివందనమిదిగో!

— డా॥ ఎన్. సురేంద్ర




వచ్చే సంచికలో ....

# రేఖ దాటినవాడు

# మహోత్కృష్ట మందుల మాంత్రికుడు



## డా॥ యల్లాప్రగడ సుబ్బారావు జీవిత చరిత్ర

కవనశర్మ

### ముందుమాట

డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు చనిపోయిన 60 సంవత్సరాలకి, 2008లో ఆయన గురించిన సమస్త సమాచారం, అందుబాటులో ఉన్నంతవరకు, National Institute of Nutrition, హైదరాబాద్‌లో ఆయన పేరున కడ్తున్న భవనంలో భద్రపరచాలన్న Indian Council of Medical Research వారి ఆలోచనలో భాగంగా మార్చి 2008లో అక్కడ ఒక ముందస్తు సమావేశం జరిపారు. దానికి ICMRకి Additional Director General గా పనిచేసి పదవీ విరమణ చేసిన డాక్టర్ సాతలూరు శ్రీరామాచారిగారు అధ్యక్షత వహించారు.

సుబ్బారావుగారి జీవిత చరిత్రను ***"In Quest of Penacea"*** అన్న పేరుతో వ్రాసిన ప్రసిద్ధ పాత్రికేయుడు ఎస్.పి.కె. గుప్తాగారు ఆ సమావేశంలో ఉన్నారు. సుబ్బారావుగారి లాగానే M.B.B.S. చదివి ఆయనలాగానే Bio-Chemistryలో Ph.D. చేసిన ఆచార్య వేటూరి సీతారామం, సుబ్బారావుగారి జీవితాన్ని, ప్రేరణలని, తపనలని, ధ్యేయాలని జయాపజయాలని ఆ సమావేశంలో సైన్సు పద్ధతిలో విశ్లేషించమని నన్ను కోరి ఉన్నారు. అల్లా కోరటానికి మేమిద్దరం ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆచార్యుల సంతానాలము అవటం, Indian Institute of Scienceలో Ph.D. చేసిన వారిమి అవటం కారణాలు కాకపోలేదు. కాని, ముఖ్యకారణం నేను తెలుగు కథా రచయితని, తెలుగులో 'సైన్సు నడచిన బాట' రచయితని అవటమేనని ఆయన చెప్పారు. ఆ సమావేశంలో నేను మాట్లాడాలంటే సుబ్బారావుగారి గురించి తెలుసుకోవాలి కదా!

చదివిన కొద్దీ ఆ మహానుభావుడి మీద గౌరవం పెరుగుతూ పోయింది. తెలుగు పాఠకులకి ఆయనను నవలా రూపంలో పరిచయం చేసే ప్రయత్నం, ఆ తరువాత, చేయాలని అనిపించింది.

ఒక చారిత్రక నవల వ్రాయటం బాగా కష్టమైన పని. వాస్తవ సంఘటనలుంటాయి, ప్రయోజనాన్ని ఆశించి కాక సత్యమని నమ్మి అనుశృతంగా తెలిసినవి చెప్పే (ఆప్త) వాక్య ప్రమాణాలుంటాయి.

**శ్రీ దూర్వాసుల దక్షిణామూర్తి, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ (ఉరఫ్) రాయుడమ్మ స్మారక పురస్కారం (రు.10,000/-) పొందిన నవల**

# శ్రీ దూర్వాసుల దక్షిణామూర్తి, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ (ఉరఫ్) రాయుడమ్మ స్మారక నవలా పురస్కారం!



**మా** పితామహులు, శ్రీ దూర్వాసుల దక్షిణామూర్తిగారు. విజయనగరంలో 1887వ సంవత్సరంలో శ్రీ సూర్యనారాయణ సోమయాజులు, శ్రీమతి సూర్యకాంతమ్మగార్లకు జన్మించి, నాలుగవ ఏటనే తండ్రిని కోల్పోయి, తల్లిగారి పెంపకములో పెరిగి, చదవడానికి తగినంత ధనము లేకపోయినా, చదవాలనే ఆసక్తితో, అప్పుచేసి, మద్రాసు లా కాలేజీలో బి.ఎల్. చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయిన ఘనత వారిది. ప్రాక్టీసులో స్థిరపడిన తరువాత నెమ్మదిగా ఒకటొకటిగా చేసిన అప్పులన్నీ తీర్చుకొని, జీవితంలో స్థిరపడ్డ గొప్ప వ్యక్తి.

వారు సంగీత, సాహిత్య ప్రియులు. స్వయముగా గానసభలలో వీణ వాయించేవారు. 1926లో విజయ త్యాగరాజ సంగీత సభ స్థాపించారు. దానికి వారు వ్యవస్థాపక అధ్యక్షులు కూడా. వారి ఆధ్వర్యంలో టౌన్‌హాలులో జరిగిన సంగీత సభలు, వాటిలో పాల్గొన్న నాటి గాయకుల ప్రతిభాపాటవాల్ని గురించి ఆ తరానికి చెందిన విశాఖ వాసులు ఇప్పటికీ కథలుగా చెప్పడం నాకు తెలుసు. విద్యావ్యాప్తికై చేసిన కృషిలో భాగంగా 1928లో విజయనగరం జిల్లా, రంగారాయపురం గ్రామంలో ఒక ఎకరం భూమిలో పాఠశాల కట్టించి, ఉపాధ్యాయుని నియమించి, చుట్టుపక్కల పది, పదిహేను గ్రామాల విద్యార్థులకి సాయపడిన విద్యాదాత ఆయన. వారు స్థాపించిన విజయ త్యాగరాజ సంగీత సభ, వారు ప్రారంభించిన పాఠశాల నేటికీ చక్కగా నడుస్తూండడం వారి కర్తవ్య దీక్షకి నిదర్శనం. విజయనగరం, జైపూర్, మాడుగుల, కశింకోట, పర్లాకిమిడి వంటి ఎన్నో సంస్థానాలకి స్టాండింగ్ కౌన్సిల్‌గా ఉండి గొప్ప ప్రఖ్యాతి గాంచి, సహస్ర చంద్ర దర్శనం చేసి, 1970లో స్వర్గస్థులయ్యారు.

సహధర్మచారిణి అనే పదానికి ప్రత్యక్ష నిదర్శనం మా మామ్మగారు, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ ఉరఫ్ రాయుడమ్మగారు. జీవితాంతం భర్తకి కంటికి రెప్పలా మెలగిన ధన్యజీవి. పాఠశాలకి వెళ్ళకపోయినా, ఇంట్లోనే విద్యాభ్యాసం చేసి, హిందూ, మెయిల్ వంటి ఆంగ్ల వార్తాపత్రికలు చదివి, వాటిలో విషయాన్ని చక్కగా డిస్కస్ చేసేవారు. దానానికి, ధార్మికతకి, పరోపకార పరాయణత్వానికి, ఆధ్యాత్మిక చింతనకి నిలువెత్తు నిదర్శనం వారు. కుడిచేత్తో చేసిన దానం ఎడమ చేతికి తెలియకూడదని ఎన్ని గుప్తదానాలు చేశారో కేవలం ఆవిడకి మాత్రమే తెలిసిన నిజం. ఆవిడ చేత్తో చేయించి ఉపనయనాలు, వివాహాలు, బాలసారెలు లెక్కకందనివి. భోజన, వసతి సదుపాయాలతో సహా, ఎంతోమంది విద్యార్థులకి చదువు చెప్పించి, పెళ్ళిళ్ళు చేసి పంపిన మహనీయురాలు. దాదాపుగా 100 సంవత్సరాల క్రితమే స్వామి దయానంద సరస్వతి శిష్యురాలిగా ఆర్యసమాజ సిద్ధాంతాలకి అనుగుణంగా, విగ్రహారాధనకి విముఖత చూపి, నిత్యాగ్నిహోత్రం చేస్తూ, సదా ఉపనిషత్తులు వల్లించుకుంటూ, కాలం గడిపిన ధన్యజీవి. సంపూర్ణ జీవితాన్ని అనుభవించి, 75వ ఏట ఉదయాన్నే స్నానం చేసి, అగ్నిహోత్రం చేస్తూ కన్నుమూసిన పుణ్యజీవి.

విశాఖనగరంలో పెద్దాసుపత్రిగా వ్యవహరింపబడే కె.జి.హెచ్. తప్ప పరిసర ప్రాంతాలలో ఎక్కడా వైద్యసదుపాయం లేని ఆ రోజులలో వైద్యావసరాలకై వచ్చినవారందరికీ మా ఇల్లే విడిది. హోటల్స్, లాడ్జింగ్ హౌస్‌లు లేని ఆనాటి విశాఖనగరం నేటి ప్రజలకు వింతగా అనిపించినా, అది నిజం. విజయనగరం, అనకాపల్లి, చోడవరం, ఎస్.కోట, నర్సీపట్నం తదితర ప్రాంతాల నుండి వచ్చే ఎంతోమందికి భోజన, వసతి సదుపాయాలు కల్పించి, వారి బాగోగులు చూసి పంపేవారు మా పితామహులు. నిత్యం పదిమందికి తక్కువ లేకుండా అతిథులు మా నట్టింట్లో భోజనం చేయడం ఆనాటి ఆనవాయితీ. నిత్యాన్నదానం అప్పట్లో మా ఇంట్లో ఒక వ్రతం.

మేము ఈ రోజున సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నామంటే అది కేవలం వారి ఆశీర్వాద బలమే అని త్రికరణ శుద్ధిగా నమ్ముతూ, వారి స్మృత్యర్థం ఈ చిన్న ప్రయత్నం.

**– దూర్వాసుల దక్షిణామూర్తి**

*(అడ్వొకేట్ : విశాఖపట్టణం)*

సమాచారంలో వెలుతులుంటాయి. ఆ వెలుతులు నింపడానికి ఉచితమైన ఊహలు, శూన్య ప్రాతిపదిక (Null Hypothesis) పైన చేసి ఆ ఊహలకి వ్యతిరేకమైన నిదర్శనాలు సాక్ష్యాలు, బలంగా లేకపోతే ఆ ఊహలని సత్యంగా స్వీకరించే 'సైన్సు పద్ధతు'లుంటాయి. పాత్రలు తామే ప్రకటించిన ఆదర్శాలకో, ధ్యేయాలకో, కోర్కెలకో భిన్నమైన ప్రవర్తనలుంటాయి. వాటిని అర్థం చేసుకోటానికి కొంతైనా సామాజిక, వ్యక్తి మానసిక తత్వ శాస్త్రాలతో పరిచయం ఉండాలి. ఆనాటి సామాజిక వ్యవస్థ గురించి కొంత అవగాహన ఉండాలి. సాహిత్య సువాసన అబ్బటానికి 'కల్పన' అనే పరిమళం తగు మోతాదులో కలపాలి!

ఇవన్నీలేక ఊరక చారిత్రక రచనలు చేయమనంగ శక్యము కాదు. ఇవన్నీ తనకు ఇంతో అంతో ఉన్నాయన్న నమ్మకం లేకుండా ఎవరూ ఇటువంటి రచనలకి పూనుకోరు. అల్లా అనుకోగల బలహీనత నాకు పుష్కలంగా ఉంది!

ఈ రచన చేస్తున్నంతసేపూ పడాల రామారావుగారు అల్లూరి సీతారామరాజు జీవితం మీద వ్రాసిన నవల *'ఆంధ్రశ్రీ'* మనస్సులో మెదుల్తూనే ఉంది.

అల్లూరి సీతారామరాజు పాలకుల పీడన నుంచి జనాన్ని కాపాడడం కోసం విప్లవాగ్నికి తానో సమిధై కాలాడు.

యల్లాప్రెగడ సుబ్బారావు 'రోగపీడ' నుంచి మానవాళిని కాపాడటం కోసం జ్ఞానాగ్నిలో తానో సమిధై రగిలిపోయాడు.

ఈ రచన చదివాక పాఠకులకు సుబ్బారావుగారో మహోన్నత శాస్త్రవేత్తగా కనిపించకపోతే ఆ లోపం కవనశర్మ రచనాశక్తిది!

# 1వ ప్రకరణం - పరిచయం

**"మీరు యల్లాప్రెగడ సుబ్బారావు గురించి బహుశహ విని ఉండరు. కాని ఆయన జీవించాడు కనకే మీరీరోజున ఆరోగ్యంగాను, జీవిస్తూనూ ఉండి ఉండవచ్చు. మీరు బహుశహ మరింత కాలం జీవించి ఉండేందుకు ఆయన జీవించాడు"** – *ఒక అమెరికన్ రచయిత యొక్క ప్రఖ్యాత వాక్యాలు.*

❖ ❖ ❖

1951లో ప్లేగు వ్యాధికి పెట్టింది పేరైన లాట్టూరులో ప్లేగు వ్యాధి పొడచూపింది. అప్పుడు లాట్టూరు హైదరాబాద్ సంస్థానంలో ఉంది. 15 మంది రోగుల్ని అంటువ్యాధుల వేర్పాటు వార్డులో ఉంచారు. ప్లేగుకి మందు లేదు. రోగుల్ని వాళ్ళ కర్మకి వాళ్ళను వదిలివేయక తప్పదు అనుకొని డాక్టర్లు, నర్సులు దేవుడి మీద భారం వేసి వాళ్ళకి చేతైన ఉపశమన సేవలు చేస్తున్నారు.

మెడికల్ జర్నల్స్ ముందర వేసుకొని డాక్టర్ కె. రామచంద్రన్ దీక్షగా ప్లేగన్నమాట కనిపించిన చోటల్లా చదవటం మొదలు పెట్టాడు.

డ్యూటీ నర్స్ వచ్చి, "రాత్రి 11 గంటలైంది డాక్టర్ విశ్రాంతి తీసుకోండి" అంది.

రామచంద్రన్ చల్లగా నవ్వి ఊరుకొన్నాడు.

ఆమె చాయి చేసి తీసుకువచ్చి టేబుల్ మీద పెట్టింది.

తెల్లవారుజామున 3 గంటలకి అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని అరిజోనా రాష్ట్రం కూడా ప్లేగు వ్యాధికి ప్రబలంగా గురిఅయ్యే రాష్ట్రాల్లో ఒకటి అని, అక్కడ ఈ మధ్యనే ఆరియోమైసిన్ అనే మందు వాడి సత్ఫలితాలని సాధించారని చదివాడు.

పొద్దున్న 4 గంటలకి బొంబాయిలో రామచంద్రన్ స్నేహితుడైన ఓ డాక్టరు విసుక్కుంటూ ఫోను తీసాడు.

"నేనే రామచంద్రన్‌ని – లాట్టూర్లో ఉన్నాను. నాకు ఆరియో మైసిన్ మందు, దాని వాడకం గురించిన లిటరేచర్ షాపులు తీయగానే కొని మనిషి నిచ్చి మా ఊరు పంపు. అర్జెంట్" అని హడావిడిగా ఫోను పెట్టేసాడు.

సాయంత్రం వరకు ఒకటే ఆందోళన. మనిషి వస్తాడో లేడో, మార్గమధ్యంలో అలసిపోయాడో, మందు దొరికిందో లేదో అనుకొంటూ సీరియస్ కండిషన్‌లో తీసుకురాబడిన పేషెంట్లను గంట గంటకీ చూస్తూ గడిపాడు. సాయంత్రం మందుతో మనిషి బయల్దేరినట్టు కబురు వచ్చింది. డ్యూటీ నర్సుకి, డాక్టర్‌కి ఆసుపత్రి అప్పచెప్పి ఇంటికి వెళ్లాడు రామచంద్రన్.

మర్నాడు పొద్దున్న 8 గంటలకల్లా మందు చేతికందింది. అది లెడర్లీ కంపెనీ తయారీ. దాని లిటరేచరు చదివి మోతాదులు తెలుసుకొన్నాడు. దాన్ని రోగులకి వేసాడు. సీరియస్‌గా ఉన్న రోగులు ముగ్గురూ చనిపోయినా 12 మంది బతికారు. రోగుల బంధువులు కృతజ్ఞతలు తెల్పారు.

రామచంద్రన్ వారితో, "ఈ మందు బజారులోకి ఈ మధ్యే వచ్చింది. కనుక్కొని 3 సంవత్సరాలు మాత్రమే అయిందిట. ఇది ఒక రకం మలేరియానే కాక, ప్లేగ్‌కి కూడా పనిచేస్తుందని ఈ మధ్యనే తెలుసుకొన్నారు. మీ వారి అదృష్టం. మా ఆసుపత్రి అదృష్టం – ఇదంతా మన అవసరానికి ముందే జరగటం" అన్నాడు.

❖ ❖ ❖

*"ఆ మందు కనుక్కొన్న వారిలో ఒక ఇండియన్ కూడా ఉన్నాడుట"*

*"ఆ ఇండియన్ మన తెలుగువాడేట"*

*"మా పశ్చిమ గోదావరి జిల్లా వాడు"*

*"కాదు మా తూర్పు గోదావరి జిల్లా వాడు"*


చంకలు గుద్దుకొని, నొప్పి పెట్టి మానేసారు. ఆపైన మరిచి పోయారు.

1994లో తిరిగి లాట్టూరులోను, సూరత్‌లోను ప్లేగో లేక

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# అనగనగా ఒక మంచి కథ...





**అ**లివేలు అందరిలాంటి ఆడపిల్లే. ఎనిమిదో యేట ఎలిమెంటరీ స్కూలు విడిచిపెట్టి హైస్కూల్లో చేరింది. పొడుగ్గా మోకాళ్ళ క్రిందవరకూ వ్రేళ్ళాడే పువ్వుల గౌను పరికిణీ, జాకెట్టుగా విడిపోయింది... మరో నాలుగేళ్ళని జీర్ణం చేసుకుంది శరీరం. పరికిణీ, జాకెట్టుల అందాన్ని ముప్పాతిక దాకా డామినేట్ చేస్తూ పువ్వుల కండువా వచ్చి చేరింది – కొత్తగా సింహాసనం యెక్కిన యువరాజు జులుంతో.

అసలు పరికిణీ, జాకెట్టూ అభ్యుదయాన్నీ, శాంతినీ ఆశించే ప్రజాస్వామ్య దేశాల్లాంటివయితే – వాటిమీద గుత్తాధిపత్యం సంపాదించే సామ్రాజ్య దేశాల వెర్రి కాంక్షా. యెగబడాలనేదీ – వోణీ గుణం. అందుకే వోణీ పడ్డ తరువాత ఆడపిల్లల్ని "జాగ్రత్త జాగ్రత్త" అంటూ హెచ్చరిస్తారు – బడుగు దేశాల్లాంటి పెద్దవాళ్ళు.

ఆ రూపంతోనే మరో సంవత్సరానికి కాలేజీలో చేరింది అలివేలు. అలాగే మూడు సంవత్సరాలు జరిగిపోయి అలివేలు ఫోర్తు యియర్ స్టూడెంట్‌గా మారిపోయింది.... నగం ''లోకాన్ని'' అప్పటికే అర్థం చేసుకుంది. "లోకం" యేమిటని పాఠకులు కళ్ళెర్రజేస్తే – పొరపాటు – లోకానికి బదులు 'కాలేజీ' అని చదువుకున్నా అలివేలుకు నష్టం లేదు. ఇక్కడ అర్థానికి ప్రాముఖ్యంగాని మాటల గారడీకి కాదని ఆఖరికి మీరూ నాతో యేకీభవిస్తారు – చూస్తూ వుండండి.

"ఇంక కోకలు కట్టుకోవాలమ్మా నువ్వు" అంది లేడీస్ వెయిటింగ్ రూమ్‌లో వో పది గంటల ప్రాంతంలో స్నేహితురాలయిన కాంతం ఆసాంతం అలివేలును స్టడీ చేస్తూ.

''కోకలేమిటి – మోటు మాట – చీరలనక" – వరలక్ష్మి అంది.

''చీరలనడం కన్నా కోకలనడవే బావుంటుం"దని నొక్కి వక్కాణించింది తర్డ్ యియర్ శేషారత్నం.

"ఏమిటమ్మా ఆ బాగు?'' అన్నారు కొందరు.

"కో – అంటే కోరికల్నీ, క – అనగా కలల్నీ, లు – అంటే లుంగలు చుట్టి పడేసేవి"

"చాలా చెత్తగా వుంది దండాన్వయం. ఇంకా నయం లుంగీలనలేదు" అంది ఉమ – ఖంగున నవ్వి.

"నాకు కోరికలు లేవు, కలలూ లేవు, నేను కట్టుకోను"

"ఇంకా చిన్నదానివనుకుంటున్నావేమో. నీకన్నా జూనియర్సుం. మేం కట్టుకోవడం లేదా?"

"మీరు కట్టుకుంటే నేను కట్టుకోవాలని

వుందా? అయినా యెందుకు?" అంది కోపం విరజిమ్ముతూ –

"ఎందుకూ?" అని కాంతం అలివేలు గుండెల మీదా, వీపు మీదా చేత్తో తడుముతూ, "అమ్మాయిగారు లావెక్కుతున్నారు కాబట్టి" అంది నవ్వేస్తూ.


''పొండి'' – అలివేలు నవ్వును దాచుకుని విసుగుని సరఫరా చేసింది.

అందరూ నవ్వుకున్నారు.

అక్కడ అందర్నీ పొండని చెప్పి కసురుకున్నా, యింటికి వెళ్ళి నిలువుటద్దం బీరువాలో చూసుకుంటే – శరీరం యెవరిదోలా, యెప్పుడూ చూడనిదానిలా కనిపించింది. పెద్ద మార్పే అనుకుంది. గోడ మీద ఫస్ట్ యియర్ ఫొటో తీసి, తన్ను చూసుకుని "ఎదిగిపోయాను – నిజమే" అనుకుంది. చూపుడు వేలుకు తీసుకున్న కర్పూరం కాటుక కనుకొలకుల్లో దిద్దుకుంటూంటే కళ్ళు కిచ కిచ లాడాయి శబ్దం లేకుండా. వేలి స్పర్శ కొత్తగా అనిపించింది.

భోజనం చేసి చదువుకోవడం మొదలు పెట్టినా అలివేలు ధ్యాస పుస్తకం మీదకు పోలేదు. నాలుగేళ్ళ చదువు ముగియబోతోంది. ఈ సంవత్సరం అయిన తర్వాత యేమిటి? అన్నయ్యయితే యం.యస్సీ అని నాగ్‌పూర్ పారిపోతాడు. పెద్దన్నయ్య యెప్పుడో కరిణీకాన్ని చేపట్టి జీవితం కొనసాగిస్తున్నాడు. తనేం చెయ్యాలి? అసలు తనెందుకు చదువుతోందో తనకే తెలియదు. అయిష్టంగానే బి.యస్సీ వరకూ రాగలిగిందా? లేకపోతే యిది యాంత్రికంగా జరిగిన అభివృద్ధా?

తల్లీదండ్రీ అలివేలును యింతవరకూ చదివించడానికి కారణం – అలివేలు, "అక్కయ్యలా నేను యింట్లో కూర్చోను. చదువుకుంటా"నని దెబ్బలాడ్డం కాదు. పెద్దపిల్ల అన్నపూర్ణకి చదువు రాలేదు. చిన్నప్పటి నుంచి పనిపాటల మీదే మక్కువ చూపించేది. పక్కింటి సుబ్బరాజుగారి కూతురు కాంతంతో అలివేలు బడిలోకి వెడుతూండేది. ఆ నడకే, ఆ పాదాలే అలా




యెలిమెంటరీ స్కూలు నుంచి హైస్కూలుకు తీసుకువెళ్ళాయి. ఓ మధ్యాహ్నం పేపర్లో అలివేలు స్కూలు ఫైనల్ ప్యాసయి కూర్చుంది. కుటుంబం ఆ అమ్మాయి గురించి ఆలోచించింది. "చదువు వస్తోంది కదా. దానికి చెప్పిద్దాం" అని కాలేజీకి పంపడానికి నిశ్చయించుకుని, "కాలేజీలో జేరుతావటే" అని అడిగితే శ్రావణ మంగళవారం పేరంటానికన్నంత తేలిగ్గా "వూఁ" అనేసింది అలివేలు.


అలివేలుకు జీవితం పట్ల యేవేవో నిశ్చితాభిప్రాయాలు గానీ, ఆశలూ కలలూ అని గానీ లేవు. ఏదో మెకానికల్‌గా నడిచే స్వభావం ఆమెది. తన చదువు గురించి యింట్లో, ''వర్గపోరాటాలూ'', ''సత్యాగ్రహాలూ'' లేవని పెద్ద ఆనందమూ లేదు.

కొంతమంది ఆడపిల్లలు – తల్లినో, తండ్రినో యేడిపించో, తాము యేడిచో పంతం కొద్దీ చదువు సాగిస్తారు. మరి కొందరు యింట్లో వాళ్ళు వద్దన్న మూలంగా మాట నెగ్గించుకోవడం కోసం మొండిగా ప్రవేశిస్తారు కాలేజీల్లోకి. అంటే చదువు మీద అభిమానం కన్నా, కాలేజీలో చదువుకున్నామనే పేరు కోసం. (ఈరకం అమ్మాయిలు – యీ కథ చదువుతూన్నట్టయితే పుస్తకం విసిరి కొట్టవద్దని విన్నపం మరో కథ చదువుకోండి – ఆ కోపం తగ్గిన తరువాతే తిరిగి, యీ పేజీ తెరవండి). ఇంకొందరు చదువు వస్తుంది కదా అని చదివి వాళ్ళకి తెలియకుండానే మేధావులయి పోతారు, ఆఖరి రకం అమ్మాయిలు పాపం – "యెక్కడ ఆనకట్ట పడితే (ఫెయిల్) అక్కడే మానచ్చు – యెలాగూ, పెళ్ళనీ, చాకిరి అనీ – సంసార సముద్రంలోకి ప్రవహించవలసిన వాళ్ళమే. పుట్టింటిలోనయినా సుఖపడదాం" అని మీమాంస చేసుకుని జేరతారు. (ఈ అమ్మాయిలు 'చదువుకున్నానని గర్వం లేదు. ఇంటి పన్లు కూడా చేస్తుంది' అన్న బిరుదులు గడించేస్తూంటారుట).

ఈ పైన వ్రాసిన వూహలు (బ్రాకెట్లు మినహా) అలివేలువని భావించాలి. అలా ఆలోచించుకుంటున్న అలివేలుకు ఆశ్చర్యంతో పాటు చదువు మీద విరక్తి కూడా పుట్టుకొచ్చింది. తన చదువు గురించి యెంత డబ్బు ఖర్చవుతున్నదీ తెలియంది కాదు. బి.యస్సీ అయిన తరువాత వుద్యోగం చేస్తే అమ్మా నాన్నా వప్పుకుంటారు. ఆ తరువాత యేముంది?

గోడ మీద యెవరో టెలివిజన్ నెట్ ద్వారా ప్రొజెక్ట్ చేసిన కొన్ని చిత్రాలు ఆమెకు వుచితంగా కనిపిస్తున్నాయి.... ఉద్యోగం మీద వుండుండి విరక్తి. ఇంతలో తెలియ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*





ఒక కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఉద్యోగిగా ముంబయ్ మహానగరంతో నాకున్న అనుబంధం విడదీయరానిది. ముంబయ్ మహానగరం అన్నపూర్ణ. జాతి, మత, కుల, ప్రాంతీయ వివక్ష లేకుండా అందర్నీ అక్కున జేర్చుకొనే అద్భుత నగరం. అయితే యింటా, బయటానున్న కొన్ని అరాచకశక్తులు ఒక దశాబ్దన్నర కాలంగా అన్నపూర్ణ కడుపును కొట్టే ప్రయత్నాలు అప్పుడప్పుడు చేస్తూనే ఉన్నాయి. విజ్ఞులైన ముంబయ్ నగరవాసులందరూ జాతి, మత, కుల, ప్రాంతీయ వివక్ష లేకుండా సంయమనాన్ని పాటిస్తూనే ఉన్నారు. ఒక్క ముంబయ్ నగరంలోనే కాదు – దేశమంతటా విధ్వంసక చర్యలు జరుగుతూనే ఉన్నాయి. దేశంలోనే కాదు ప్రపంచం నలుమూలలా తీవ్రవాదమనండి, ఉగ్రవాదమనండి పడగలెత్తి నాట్యం చేస్తున్నాయి. కారణం యిదీ అని యిదమిత్థంగా చెప్పలేని పరిస్థితి. "మత ఛాందసమా? ముడిచమురు యుద్ధాలా? బాబ్రీ మసీదు కూల్చివేతా? అవినీతా? ఆర్థిక అసమానతలా? వాణిజ్య ప్రయోజనాలా? దొంగ వ్యాపారమా? కుక్క గొడుగుల్లా ఆవిర్భవిస్తున్న రాజకీయ పార్టీలా? అధికార దాహమా? అధోజగతి నాయకులతో రాజకీయ నాయకుల సంబంధ బాంధవ్యాలా?" – ఈ రోజున ముంబయ్ నగర వాసులందరూ అడుగుతున్న ప్రశ్నలివి. ఏది ఏమైనా వ్యవస్థ పక్కదారి పట్టింది.

ముంబయ్ మహానగరంలో 1993 జనవరి 12న వరుస పేలుళ్ళు – 2006 జులై 11న స్థానిక రైళ్ళలో వరుస పేలుళ్ళు – యిదిగో యిప్పుడు 2008లో నవంబరు 26న కరడుగట్టిన ఉగ్రవాదుల దాడులు. ఈ మూడు సంఘటనల్లోనూ వందలాదిగా ఎందరో అమాయకులు ఆకస్మిక, అజ్ఞాత మరణాల పాలయ్యారు. ఎంతోమందికి జీవనోపాధి కల్పించే ఎందరో ప్రముఖులు మరణించారు. వీరోచితంగా పోరాడిన సైనిక సిబ్బంది మృతి చెందారు. పాత్రికేయులు, విదేశీ పర్యాటకుల ప్రాణాలు కోల్పోయారు.

'రచన' మాసపత్రిక ద్వారా వారందరికీ శ్రద్ధాంజలులర్పిస్తూ, వారందరి ఆత్మశాంతికీ ప్రార్థిస్తూ ఈ మూడు కథాపీఠం బహుమతులను అందజేస్తున్నాను.

*– ఎలక్ట్రాన్ (పింగళి వెంకట రమణరావు)*



# శ్రీసుభా

## చిట్టచివరి అముద్రిత కథ

శ్రీసుభా (అను)
యస్.వి.యస్.సుబ్బారావు
(11-11-1938 :: 23-11-2008)

# ఎన్ని అను - మగవాళ్లు మగవాళ్లే!!

అనసూయ అప్పుడు పార్కులో కూర్చుంది. ఆమె పక్కనే రామం ఉన్నాడు. వాళ్లిద్దరూ లోకంలో చాలా మందిలా ప్రేమికులు. వాళ్ళ మాటల్లో, ప్రవర్తనలో ఎప్పుడూ ప్రేమ దొర్లుతూనే వుంటుంది! అయితే లోకసహజంగా అనసూయ రామాన్ని కొద్దికొద్దిగా అనుమానిస్తుంది. అది ఆమె పెళ్ళికాని యువతి మూలంగా అతి సహజంగా వచ్చే భయం లేదా అనుమానం.

"అనసూయా! నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. నన్ను నమ్ము"

"ఈ మాటలు చాలామంది అన్నారు, నాతో! ఇప్పటికీ వేంకటేశ్వర్లు, ఇంకా చాలా మంది ఈ మాటలే విన్పిస్తున్నారు..."

"మనిద్దరికీ రెండేళ్ళ పరిచయం ఉంది. నా మాటలు, హృదయం బాగా తెలిసిన దానివి. నేను ఏది మాట్లాడినా హృదయం నుంచే మాట్లాడతాను!"

అనసూయ పకపకా నవ్వింది. ఆ నవ్వులో జవాబు ఉందనుకోవాలో, లేదనుకోవాలో ఆ నవ్వునే అడగాలి. కానీ అది కుదిరేది కాదుగా!

"నవ్వద్దు అనసూయా! నన్ను ప్రేమిస్తున్నానని చెప్పు. నన్ను అర్థం చేసుకున్నానని చెప్పు. నాతో నీ చేయి కలుపుతానని చెప్పు – చాలు"

"బావుంది. నేను ఎలా మాట్లాడాలో, ఏం మాట్లాడాలో చెబుతున్నావ్... రేపు నీ భార్య అవగానే నీ ప్రతి మాటకు తల ఊపే తత్వం అలవాటు చేస్తావేమో?" నవ్వుతూ అంది అనసూయ.

"నిన్ను చూసిన తర్వాత ఎవరైనా సరే

నీ ముందు తల వంచుతారు.... నీకు తల ఒగ్గుతారు తప్పించి పొగరుమోతు తనాన్ని ప్రదర్శించరు. నీ మాటల్ని తల దాలుస్తారు కాని వాటిని ఊకదంపుడు ఉపన్యాసాలుగా కొట్టిపారవెయ్యరు"

"నీకు మాట్లాడడం చాలా బాగా వచ్చు"

"నిన్ను చూసిన తర్వాత, నీతో స్నేహం పెరిగిన తరువాత నా అక్షరాలకు అందం ఒకటే కాదు... భావన.... ఇంకా, ఇంకా, నిజాయితీ గట్రా అలవడ్డాయి"

"అలానా?"

"ఇది నీ గొప్పా, నీ హృదయం గొప్పా... నీ స్నేహం నాకిచ్చిన వరం"

అనసూయ నవ్వింది. చటుక్కున ఆమె హృదయంలోకి అపుడు వేంకటేశ్వర్లు వచ్చి చోటుచేసుకున్నాడు. అనసూయ కాదనలేక పోయింది. తప్పు అయినా ఆమె తప్పించుకో లేకపోయింది. అశక్తురాలయింది. అబల అయ్యింది.

❖ ❖ ❖

వేంకటేశ్వర్లు ఏనాడూ గుడికి వెళ్ళ లేదు. తనకు కావల్సింది – ఎంత ముఖ్యమైన దయినా, ఆ అవసరం ఎంతటి ప్రాముఖ్య మైనది అయినా, అతను దేవాలయం మెట్లు కూడా తొక్కలేదు!! భగవంతుని ముందు అయిన దానికీ, కాని దానికీ చెయ్యి జాపి ఆయన్ను విసిగించటం తప్పని అతని భావన. ప్రతి చిన్నా చితకా పన్లు చేసిపెట్టడానికి ఆయన్ను 'డిస్టర్బ్' చేయడం నేరం అని వేంకటేశ్వర్లు ఎప్పుడూ అంటాడు!

ఆవేళ వేంకటేశ్వర్లు ఆఫీసుకు బయలు దేరుతూంటే అతని స్నేహితుడు రామం అలవాటుగా వచ్చాడు. రామం – వేంకటేశ్వర్లు కొలీగ్. ఒకవిధంగా ప్రాణ స్నేహితుడి లాంటివాడే!

"ఏం నాయనా ఆఫీసుకు తయారయ్యావా? దుమ్మా కొడ్తున్నావా?"

"లేదు రామం... ఈ వేళ బుద్ధిమంతుడిలా ఆఫీసుకే రావాలనుకుంటున్నాను"

రామం నవ్వేసి, ఓసారి తన చేతికున్న వాచీ చూసుకొని, "నీకో మాట చెప్పాలని బయలుదేరేముందు ఓ గట్టి నిర్ణయానికి వచ్చాను. ఇక నీ అనుమతి తీసుకుని ఆ విషయం నీతో చెప్పాలని ఫైనల్‌గా అన్పించింది"

'నీ బొందేం కాదు. చెప్పు! నువ్వేది చెప్పినా, ఏం మాట్లాడినా అవన్నీ నేనే కాదు, నీ దేవుడూ వింటాడని గుర్తు పెట్టుకో. కల్పితాలూ, కథలూ చెప్పి నన్ను బురిడీ కొట్టిస్తే ఆయనగారు ఊరుకోడు. నిన్ను మూడు చెరువుల నీళ్ళు తాగిస్తాడు. జాగ్రత్త!"

"అలానా" అంటూ నవ్వేశాడు. తిరిగి అన్నాడు.

"ఎవరైనా సరే నిజం చెప్పడమే గొప్ప. అదే దేవుడు ఇష్టపడేది. మాట్లాడితే అబద్ధాలు చెప్పేది, ఆ తర్వాత ఆ తప్పుల్ని క్షమించ మని దేవుడ్ని ప్రార్థించేది – ఇలా బొమ్మా బొరుసుగా బ్రతికేవాళ్ళంటే ఆయనకు పెద్దగా ఇష్టం వుండదుట... ఇది నా పెద్దలు నాకు నేర్పిన పాఠం"

"ఆ విషయం వదిలేయ్ కాసేపు! కానీ ఈవేళ నేను నీకు ఓ కొత్త విషయం చెప్ప బోతున్నాను. జాగ్రత్తగా విను! మా పక్క గదిలోకి అమ్మాయిలు దిగారు.... అద్దె కేలే! అందులో ఒకళ్ళిద్దరు అమ్మాయిలు మెరికల్లా ఉన్నారు. వాళ్ళ అందం తలుపు తట్టి, కల్పించుకుని ఎలాగైనా వాళ్ళతో మాట్లాడమంటుంది... కానీ భయం వుందే – అది నా చేత వెనకడుగు వేయిస్తోంది. ఏం చెయ్యాలి?"

వేంకటేశ్వర్లు అంతా విని తేలిగ్గా నవ్వేశాడు.

"అందులో ఓ అమ్మాయీ మరీ బాగుంది. నాకు చాలా చాలా నచ్చింది. ఆమె పేరు మంత్ర. నేను మరెక్కడా ఆలోచించకుండా దేనిగురించీ మాట్లాడకుండా చేస్తోంది. ఇందులో అబద్ధం ఏమీ లేదు. ఇది నెలగా జరుగుతోంది. ఇవన్నీ అనుకో కుండా జరిగిపోయాయి – ఈ నెలలో! ఏం చెప్పను..." అంటూ పెద్ద కథ చెప్పాడు.

వేంకటేశ్వర్లు అంతా విని పొట్ట చేత పట్టుకుని నవ్వుతూనే వున్నాడు.

"ఆ అమ్మాయి ఆ గదిలోకి ప్రవేశించింది. అందుకే కాబోలు ఆ ఇల్లు, వాకిలి, చుట్టు పక్కలా కొత్త వెలుగుతో విరబూశాయి. అవి హృదయం ఉన్నవాళ్ళను పట్టుకొని తమ వంతు కలవరపెడుతున్నాయి. అందులో నేను మొదటి వాణ్ణి అయ్యాను. ఇప్పుడు నాకు లోకం ఇదివరకులా కన్పించడం లేదు. అంతా కొత్తగా ఉంది!"

"నీ మొహం"

"నా మొహం అని నువ్వు కొట్టిపారేయ్యద్దు ప్లీజ్... అందగత్తెల్ని చూసి సామాన్యంగా నేను జావగారే రకాన్ని కాదు... కానీ ఆ అమ్మాయి ఓ మంత్రగత్తెలా నా నైజాన్ని మార్చింది! నన్ను మార్చింది! నా పరిస్థితుల్ని మార్చింది! ఓ ఆడదాన్ని గురించి ఆలోచించేవాడిగా, ఓ అందగత్తె గురించి ఆరాటపడేవాడిగా నన్ను తీర్చిదిద్దింది. ఇదే నాకు కొత్తగా ఉంది"

"ప్లీజ్... ప్లీజ్" అని వేంకటేశ్వర్లు రామాన్ని ఆపాడు.

కానీ ఉప్పొంగే రామం ఆలోచనల్ని ఆపడం అతని తరం కాలేదు.

❖ ❖ ❖

కొంతమంది వ్యక్తుల జీవితాలకు, కథలకూ అసలు పోలికే లేదని – ఇదంతా కథలు వ్రాసే వాళ్ళ ఊహ అని, అది వారి ఆర్భాటానికి ఓ చిహ్నమని అంటారు. కానీ ఈ మాటలు వేంకటేశ్వర్లు ఒప్పుకోడు. కొట్టిపారేస్తాడు. కథల్లో పాత్రలు పడే బాధల కన్నా, లేకపోతే వాళ్ళు తలదాల్చే సుఖాల కన్నా ఎక్కువగా ఈ మనుషులూ అనుభవిస్తారనీ – కానీ అవి అంతగా బయటకు రావనీ వేంకటేశ్వర్లు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# SPECIAL APPEAL
# TO
# SUBSCRIBERS ABROAD

## PLEASE INFORM YOUR
## e mail ID
## FOR TIMELY ACTIONS AND CORRESPONDENCE

THANK YOU FOR YOUR CONTINUED PATRONAGE OF

## RACHANA

Pl respond to : rachanapatrika@gmail.com

### చందాదారులు కండి!
### కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)

24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)

36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)

48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)

60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)

100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)

జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు:**

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

### చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :.................................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

.................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs...................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs.**50/-** (for amounts upto Rs.1000/-) and Rs.**65/-** (for amounts above Rs.1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

194

1-9-286/2/P,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ...............................................................

శ్రీ కౌముది
మీ మనింట్లో సాహితీ వెన్నెల

ఆంధ్రుల పత్రిక అంతర్జాతీయ పత్రిక
రచన
ఇంటింటి పత్రిక

గత రెండేళ్ళుగా ప్రపంచవ్యాప్తంగా
తెలుగు సాహిత్యాభిమానులందరినీ విశేషంగా అలరిస్తున్న
'కౌముది' (www.koumudi.net) వెబ్ మాసపత్రిక
మరియు
'రచన' మాసపత్రిక సంయుక్త నిర్వహణలో
తెలుగు కథ శతవార్షికోత్సవాల సందర్భంగా

# కథల పోటీ

**రచయిత/త్రులకి సూచనలు**

- కథాంశం ఏదైనా మానవీయ విలువలకి పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితంకాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీపత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, '**రచన**' మాసపత్రిక (ఏప్రిల్ 2009 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతి పొందిన కథలు '**కౌముది**' వెబ్ పత్రికలోను, '**రచన**' మాసపత్రికలోను ప్రచురించబడతాయి.
- **<u>బహుమతులు :</u> పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికి రూ.1500/-**
  **సాధారణ ప్రచురణకి స్వీకరించిన కథకి ఒక్కొక్కదానికి రూ.500/-**
  **అత్యుత్తమ కథకి TeluguPeople వారి విశేష పురస్కారం**
  **పదివేల రూపాయలు (రూ.10,000/-) ఒక బహుమతి.**

**పోటీ కథలు అందవలసిన తేది : జనవరి 31, 2009**
**ఫలితాల ప్రకటన : ఏప్రిల్ 1, 2009**
**మీ రచనలు పంపించాల్సిన చిరునామా :** 'రచన' మాసపత్రిక
1-9-286/2/P, విద్యానగర్ ,
హైదరాబాదు 500 044
(or) Email : **editor@koumudi.net**

శతవసంతాల తెలుగు కథకి నీరాజనం! - ఉత్తమ కథలకి సముచిత పురస్కారం!